పడతావు ఏమిటి? మనస్సును తీసుకొని వెళ్ళి అక్కడ పెట్టే బదులు, ఈ మనస్సు ఎవరు? ఎక్కడ నుండి వచ్చారు? వారు చేసే పని ఏమిటి? వారు ఎక్కడ విడిపోయారు? వారు ఎటువంటి మాటలు మాట్లాడుతున్నారు? వారు ఎందుకు ఉద్రేకపడుతున్నారు? అని మనస్సులో ఏమి జరుగుతోందో చూసుకో. నీకు గర్వం వస్తోంది అనుకో? ఎందుకు వస్తోందో చూసుకో. నీవుకాని విషయాలతో అనుబంధం పెట్టుకోవటం వలన, కాని విషయాలు నేను అనుకోవటం వలన నీకు గర్వం వస్తోంది. అది తెలుసుకొని విచారణ చేసి అందులో నుండి విడుదల పొందటానికి ప్రయత్నం చెయ్యి. నువ్వు కంగారు పడవద్దు. మనస్సుతో విరోధం పెట్టుకోవద్దు. నీ మనస్సును మిత్రుడిగా చేసుకొని మనస్సు సహాయంతో నీ మనస్సును జయించు.

**అహంకారం లేకుండా ఆత్మ ఉండగలదు. ఆత్మ లేకుండా అహంకారం ఉండలేదు. వాటి సంబంధం నీటి బుడగకూ మహా సముద్రానికి గల సంబంధం వంటిది. అహంకారపు మూలం తెలుసుకుంటే ఆత్మ తెలియబడుతుంది.**

**- భగవాన్**





ఓం నమోభగవతే శ్రీరమణాయ

# రమణ భాస్కర



సంపుటి : 8 సంచిక : 3 పుష్పం : 6-7 20-10-2002

**RAMANA BHASKARA**
**TELUGU SPIRITUAL FORTNIGHT MAGAZINE**
PAGES : 20
**VOL : 8** **ISSUE : 03**
EDITOR
**P.S. RAMA RAJU**
EDITING
**P.H.V. SATYAVATHI**
(HYMA)

**SUBSCRIPTION**
Yearly : **Rs. 150/-**
Each Copy : **Rs. 8/-**

**ADDRESS**
**RAMANA BHASKARA**
SRI RAMANAKSHETRAM
**JINNURU - 534 265**
W.G.Dt., A.P.

**PUBLISHER**
P.S. RAMARAJU
LAKSHMI MODERN RICE MILL
**ULLAMPARRU - PALAKOL**
☎ 08814 - 24589, 24689

**PRINTER**
SHRIRAM GRAPHICS
BANK STREET - **PALAKOL**
☎ 08814 - 22438, 21260

## కల్పితం వదిలేస్తే ఉన్నదే బ్రహ్మము

మట్టియందు కుండలు, దూదియందు వస్త్రములు, కొయ్యయందు రథము, బంగారము నందు అభరణములు ఎట్లు కల్పితమైనవో, అట్లే మట్టి, దూది, కొయ్య, బంగారము బ్రహ్మము (ఆత్మ) నందు కల్పితమైయున్నవి. అభరణములకు బంగారము, కుండలకు మట్టి, ఎట్లు స్వరూపముగానున్నవో, అట్లే సమస్త దృశ్యములకు, వస్తువులకు ఆత్మస్వరూపముగా నున్నది. దృశ్యమంతయు 'ఆత్మ' యందు కల్పితమేననుభావము మనకు కలిగినచో, అజ్ఞానము అస్తమించినట్లే. దృశ్య ప్రపంచమును 'ఆత్మ'కు భిన్నముగా భావించినచో అవిద్య ఉదయించినట్లే. అవిద్య (అజ్ఞానము) వస్తు రూపముగా నున్నచో మనము కొన్ని సాధనములనుపయోగించి దానిని నిర్మూలించవచ్చును. అజ్ఞానము 'మూల-తలంపు' రూపంలో ఉంది. స్థూలదృష్టియే అజ్ఞానము. కేవలము దేహమును, జగత్తును చూచుటయే స్థూలదృష్టి.

ఈ సంచికలో...... సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

02-10-2002 గంటి ....... 3
06-10-2002 గొల్లలమామిడాడ ....... 14

**Visit us @ www.srinannagaru.com**

వేరుభావనను విడిచిపెట్టి జగత్తును దానికి అధిష్ఠానమగు బ్రహ్మముగా దర్శించుట పారమార్థిక దృష్టి. నేను దేహమును కాను, అవస్థాత్రయ సాక్షియైన సాక్షీచైతన్యమే 'నేను'. పుట్టుట, పెరుగుట, మరణించుట మున్నగు మార్పులు దేహానికి సంబంధించినవే, ఇట్టి దేహము వేరు, దేహానికి సాక్షిగా ఉండి దానిని చూచునట్టి 'నిజమైన నేను' వేరు. నిజమైన నేను (ఆత్మ) ఎన్నడు పుట్టుట లేదు, ఎన్నడునూ మరణించదు. అనేక రకముల కుండలలో కనబడునదంతయూ మట్టియే గదా, ఇట్లే నామ, రూప జగత్తుకు ఆధారము ఆత్మయే. సాధనలో అవగాహన ముఖ్యము. అవగాహనతో కూడిన సాధన వలన గాని సత్య జ్ఞానము కలుగదు. కల్పితం వదిలేస్తే ఉన్నదే బ్రహ్మము.

- చావలి సూర్యనారాయణ మూర్తి, అమలాపురం

తెలియవశమె మనకు, నిజముగా
తెలియవశమె మనకూ! తెలియ॥

మనవలె తిరుగుచు, మాటాడుచునూ
మనసు లయించిన మౌని వైభవము తెలియ॥

అణువు మొదలుకొని విశ్వమునంతయు
తనలో చూచెడి ద్రష్టవైభవము తెలియ॥

చల్లని చూపుల భవబంధములను
అల్లన త్రెంచెడి జ్ఞాని వైభవము తెలియ॥

తరగని ప్రేమను సుఖశాంతులను
విరివిగా పంచెడి యోగి వైభవము తెలియ॥

కన్నుల ముంగిట సచ్చిత్సుఖము
జిన్నూరు శ్రీనాన్న వైభవము
తెలియవశమె మనకు, నిజముగా
తెలియవశమె మనకూ!

- ఆర్.వి. నాయక్



సద్వినియోగం చేస్తే మీరు జంటిల్‌మెన్ అవుతారు. భగవంతుడు తనకు ఇచ్చిన అవకాశములను సద్వినియోగం చేసేవాడు సహజంగానే యోగి అవుతాడు. ఈ దేహం రాకముందు అసలు కర్మ ఎందుకు ప్రారంభమయింది అని అడుగుతున్నాడు. నువ్వు అసలు అటువంటి గొడవలలోనికి వెళ్ళవద్దు. కర్మ ఎప్పుడు ప్రారంభమయ్యింది అనే గొడవ వద్దు. నీకు జబ్బు చేసింది ఆ జబ్బు తగ్గించుకోవటానికి ప్రయత్నం చెయ్యి. అంతేగాని ఆ జబ్బు ఎప్పుడు వచ్చింది అని చర్చించుకోవటం అనవసరం. కర్మ ఎప్పుడు ప్రారంభమయ్యింది అని కాదు, అసలు కర్మను ఎవరు అనుభవిస్తున్నారు? గాఢనిద్రలో ఎవరికైనా కర్మ గొడవ ఉందా? లేదు. జాగ్రదవస్థలో ఈ నేను వచ్చాక కర్మ గొడవ వస్తోంది. ఈ దేహము నేను అని చెప్పేవాడే కర్మను అనుభవిస్తున్నాను అని చెపుతున్నాడు. వాడిని తీసేస్తే కర్మ లేదు. ఈ దేహగతమైననేను ఎవరు అని ప్రశ్న వేసుకోండి. అలా ప్రశ్నిస్తే అది నెమ్మదిగా లోపలకు జరగటం ప్రారంభిస్తుంది. అప్పుడు విషయచింతన తగ్గిపోతుంది. అలా నెమ్మదిగా ఆ నేనును దాని మూలంలోనికి వెళ్ళే వరకు ఉపసంహరించండి. దాని మూలాన్ని చూస్తే అది నశిస్తుంది. అప్పుడు నీ హృదయంలోఉన్న బ్రహ్మమే నీకు స్వరూపంగా వ్యక్తమవుతుంది, అదే నీ కడసారి జన్మ. మనం ప్రతీ క్షణం ఉద్రేకపడటం వలన మనం పతనమవుతున్నాము. మనకు ప్రతీ చిన్న విషయానికి ఉద్రేకం వస్తూ ఉంటే మనకు ఆలోచన లేదు, అవగాహన చేసుకొనే శక్తి లేదు అని అర్థం. మనకు దేహాభావన నశించి ఆత్మభావన కలిగితే ఇంక కర్మ ఏమిటి? కర్మసముద్రాన్ని దాటి వెళతావు. జీవలక్షణాలుదాటి వెళ్ళినవాడికి అందరూ సమానమే, అక్కడ ఉన్నదే జ్ఞానం. దేహభావన నశింప చేసుకోవటమే మన సాధన యొక్క ప్రయోజనం. మీకు ఇంకొకరికి పేచీలు వచ్చాయి అనుకోండి, పది రోజులు మౌనంగా ఉండండి. అలా మౌనంగా ఉంటే ఆ వేడి తగ్గిపోతుంది. అప్పుడు మంచి మాటలు వస్తాయి, ఆ పేచీలు పరిష్కారమవుతాయి. మనం ఉన్నామన్న సంగతి మనకు తెలుసు, ఇతరులు చెప్పనక్కరలేదు. ఆ ఉన్నది ఎవరో చూసుకోవటం, ఆ ఉన్నదానిని తెలుసుకోవటం మానివేసి దానిని విడిచిపెట్టి ఈ లోకం అంతా తిరుగుతున్నాము. ఇదే మాయ అంటాడు భగవంతుడు. నీవు ఎవరో నీవు తెలుసుకోవటం మానివేసి దేవుడు ఎక్కడో ఉన్నాడని వెతకటం, ముక్కు కొన చూసుకోవటం ఇలా బయటకు వచ్చేసి తిరుగుతున్నాము, క్వాలిటీ తగ్గిపోతోంది. నీ మనస్సుకు ఏకాగ్రత కలగటం కోసం రకరకాల పద్దతులు చెప్పారు. భగవంతుని తెలుసుకోవటానికి ఏకాగ్రత కావాలి కాబట్టి అవి అన్నీ చెపుతున్నారు. భగవాన్ వీటిని ఖండించటం కోసం రాలేదు. అసలు నీవు ఎవరో తెలుసుకోవటం మానేసి ఈ గొడవలలో

దేనిపట్ల ఆశలేదు.  నీ మనస్సుతోటి, అహంకారం తోటి అనుబంధం పెట్టుకోవద్దు.  లోపల ఉన్నఈశ్వరుడితో అనుబంధం పెట్టుకో. ఈశ్వరుడు చెప్పిన మాటనుప్రమాణంగా పెట్టుకోగాని నీ మనస్సు ఎటు గంతులు వెయ్యమంటే అటు వెయ్యకు.  నీకు యజమాని ఈశ్వరుడు, ఆయనే మనకు పెద్ద చుట్టం. మనం పెద్ద చుట్టాన్ని మర్చిపోయాము. వల్లకాడుతో సమాప్తం అయ్యే చుట్టాన్ని పట్టుకొని తిరుగుతున్నాము.  భగవంతుడు ఒకోసారి కావాలనే మనకు కష్టాలు పంపిస్తాడు.  మీకు ఆత్మభావన కలుగజేయటానికి అలా కష్టాలు పంపిస్తాడు, అది మీకు తెలియదు.  దేహభావనలోనుండి మిమ్మల్ని తప్పించి మీకు ఆత్మభావన కలుగజేయటానికే మీకు ఆసఫరింగ్  పంపిస్తాడు.  సంశయాలు అన్నీ అహంకారానికే వస్తున్నాయి.  అది నువ్వు కాదు కదా.  అది నువ్వుకాదు అని నీకు తెలిస్తే ఏమీలేదు కాని అదే నీవు అనుకొంటున్నావు. అది నీవు కాదని తెలియటానికే గురువు వాక్యాన్ని ప్రమాణంగా తీసుకొని జీవించు. నువ్వు సంతోషం వస్తే పొంగిపోతున్నావు, దు:ఖం వస్తే కృంగిపోతున్నావు. ఇవి రెండూ అహంకారానికే, అదే నువ్వు అనుకొంటున్నావు.  అది నీవు కాదని శాస్త్రం చెపుతోంది. గురువు చెపుతున్నాడు. నీకు నువ్వు ప్రమాణం కాదు. గురువును, శాస్త్రాన్ని ప్రమాణంగా తీసుకో అప్పుడు నీ అహంకారం సహజంగానే చనిపోతుంది. గురువు వాక్యాన్ని ప్రమాణంగా తీసుకొంటే నీవు పెద్ద కష్టపడకుండానే నీ అహంకారానికి సహజంగానే చావు వస్తుంది ఈ శరీరం ఉండగానే నీకు పునర్జన్మ కలుగుతుంది.

నీ హృదయంలో ఉన్న సత్యంతప్పించి, ఆత్మ తప్పించి మిగిలినవి అన్నీ మనోకల్పితములే. ఈ దేహంకూడా మనోకల్పితమే.  ఉన్నది ఆత్మ, లేనిది దేహము.  ఉన్న ఆత్మను లేదు అనుకొంటున్నాము., లేని దేహాన్ని ఉందనుకొంటున్నాము.  మాయ ఇక్కడ నుండే ప్రారంభమవుతుంది. మీకు సబ్జక్టు పట్ల సరియైన అవగాహన అవసరం. మీరు ఆధ్యాత్మికంగా అభివృద్ధిలోనికి రావాలంటే రూపాయలుపెట్టుబడికాదు,  మీ అవగాహనే మీకు పెట్టుబడి, మీ ఆలోచనే మీకు పెట్టుబడి, మీ వివేకమే మీకు పెట్టుబడి, మీ మంచితనమే మీకు పెట్టుబడి. మీకు సబ్జక్టును అవగాహన చేసుకొనే బుద్ధి వస్తూఉంటే భగవంతుడి అనుగ్రహం మీ మీద ఉన్నట్లు గుర్తు. నీ ఇష్ట దేవత మీద నిరంతరం నీ మనస్సును పెట్టి అక్కడ ఏకాగ్రత సాధిస్తే ఆ ఏకాగ్రత వలన, పవిత్రత వలన, ఆ భావనబలం వలన కూడా అహంభావన నశిస్తుంది. ప్రపంచం కూడా భగవంతుడికి మరోరూపం కాబట్టి ఆ ప్రపంచం తోటి కూడా మర్యాదగా ఉండు, వినయంగా ఉండు.  మీకు ఉన్న డబ్బును చదువును తెలివిని





## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 2-10-02, గంటి

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈ రోజు గాంధీజయంతి.  గాంధీగారు మనలాగ సామాన్యమానవుడే కాని ఆయన కష్టపడి సాధనచేసి క్రమశిక్షణ అలవాటు చేసుకొని మహాత్ముడయ్యాడు.  గాంధీగారు చదువుకోసం ఇతరదేశాలకు వెళ్ళేటప్పుడు ఆయన తల్లి గాంధీతో ఏమి చెప్పింది అంటే నీకు చదువు సరిగారాకపోయినా  ఇబ్బంది లేదు కాని నీవు చెడుఅలవాట్లు నేర్చుకోవద్దు అని చెప్పింది. ఆయన ఎవరితోనైనా ఎప్పుడైనా కఠినంగా మాట్లాడితే ఆయన మాట్లాడినది పొరపాటు అనిఆయనకు తెలిస్తే వెంటనే నాది పొరపాటు అని చెప్పేవారు.  ఆశ, కోపం, లోభిత్వం ఇవి మూడు నరకద్వారాలు అని గీతలో భగవంతుడు చెప్పాడు.  దురాశ కలిగి ఉండటం, ప్రతిచిన్నవిషయానికి కోపం తెచ్చుకోవటం, 100 కోట్లు డబ్బు ఉన్నా మాకు ఏముంది అంటూ లోభిత్వం కలిగిఉండటం ఇవి మూడూ నరకద్వారాలు, జీవుడిని పాడుచేసేవి అవి మూడే, మిగిలిన చెడ్డగుణాలు అన్నీ వీటిని ఆశ్రయించి ఉంటాయి, ఏ జీవుడయితే సాధనచేసి, ప్రయత్నంచేసి ఈ మూడింటిలోనుండి విడుదల పొందాడో వాడు బ్రహ్మమును పొందుతాడు, ఆత్మజ్ఞాని అవుతాడు అని పరమాత్మ చెప్పాడు.  గాంధీగారు ఈ మూడింటిలోనుండి విడుదల పొందారు. వివేకానంద చివరిరోజులలో ఏమిచెప్పాడు అంటే మనం మాట్లాడితే భగవంతుడి గురించి మాట్లాడాలి, ఏదైనా ఆలోచిస్తే భగవంతుడి గురించే ఆలోచించాలి, ఎవరైనా ఏదైనా చెబుతూ ఉంటే భగవంతుడి గురించి చెప్పిన మాటలే వినాలి అంతేగాని ఇతరమాటలు వినకూడదు.  అలా అయితేనే మనం భగవంతుడిని పొందుతాము అని చెప్పాడు.  గీత మనకు తల్లితో సమానం అని గాంధీగారు చెప్పారు. ఆయన రోజూ గీతను పారాయణ చేసేవారు.  ఆయనకు ఏదైనా సంశయం వస్తే గీతను పారాయణ చేస్తే అందులో ఏదో ఒక శ్లోకంలో నాకు సమాధానం దొరికేది అని బాపూజీ చెప్పేవారు.  ఆయనకు కులబేధంలేదు, మతభేదం లేదు, ప్రాంతీయభేదం లేదు.  మనకు ఇవి మూడూ ఉన్నాయి.  అసలు మనం భారతీయులం అని మర్చిపోయి, ఆంధ్రులం అనుకొంటాము.  మనం అనేటప్పటికి మనకు భారతదేశం గుర్తుకు రావాలి.  మనకు దేశభక్తి, దైవభక్తి రెండూ తగ్గిపోయింది.  ఏదో కోరికల కోసం గుడులు చుట్టూ తిరుగుతున్నాము.  గాంధీగారు ఎవరికి చెప్పినా అధికారం జోలికి వెళ్ళకండి, మీరు చేయగలిగినంతవరకు ప్రజాసేవ చేయండి అని చెప్పేవారు.  ఎందుచేతనంటే డబ్బు,

అధికారం, కీర్తి, పాండిత్యం ఇవి మనిషిని తొందరగా పాడుచేస్తాయి. వీటివలన తొందరగా గర్వం వచ్చేస్తుంది. వీటిని అదుపులో పెట్టుకోకపోతేఅవి జీవుడిని పాడుచేస్తాయి. మరణానంతరం మనకు చీకటిలోకాలు మిగులుతాయి.

మనకు స్వప్నాలు వస్తాయి, స్వప్నంలో రకరకాల గొడవలు వస్తాయి. భోగాలు అనుభవిస్తాము, ధనవంతులు అయినట్లు వస్తుంది, విమానాలలో ప్రయాణం చేసినట్లు వస్తుంది, స్వప్నంలో శత్రువులు, మిత్రులు కనబడతారు. కాని మెలుకువ వచ్చాక ఇవి అన్నీ ఉన్నాయా అంటే ఏమీ లేవు. వాటిని మీ మనస్సే కల్పించింది. ఈ ప్రపంచం కూడా అంతే. ఈ ప్రపంచం, అందులో ఉన్న విషయాలు అన్నీ కూడా మనస్సే కల్పించింది గాని వాటికి వాస్తవం లేదు, యదార్థం లేదు అన్నసంగతి మీకు ఆత్మజ్ఞానం కలిగాక తెలుస్తుంది. ఆ క్లూ గాంధీగారికి దొరికింది, ఆయన దేనికి ఆకర్షింపబడలేదు. ధర్మాన్ని ఆచరించండి, మీ పనిని మీరు శ్రద్ధగా చేయండి, పనిదొంగలు అవ్వవద్దు అని గాంధీ చెప్పారు. ఏమీ కష్టపడకుండా ధనం సంపాదించాలి, అన్నీ వచ్చేయాలి అని మనం అనుకొంటున్నాము, అది మంచిది కాదు అని ఆయన చెప్పారు. మనం పాడైపోవటానికి దొంగనేనే కారణం. దానిమూలంలోనికి వెళ్ళమంటే అది వెళ్ళదు, కానిగొడవలు వేసుకుని తిరుగుతూ ఉంటుంది. శరీరంతోటి, మనస్సు తోటి, కులంతోటి, మతంతోటి కలిసిపోయి తాను కాని గొడవలు వేసుకుని తిరుగుతూ ఉంటుంది, తాను కానివాటితో తాదాప్యం పొందుతుంది.

కాని ఒక్కటి మాత్రం మర్చిపోవద్దు, భక్తి యొక్క ప్రయోజనం, ధ్యానం యొక్క ప్రయోజనం, నిష్కామకర్మయొక్క ప్రయోజనం, విచారణ యొక్క ప్రయోజనం ఈ దొంగనేనులోనుండి విడుదల పొందుటమే వీటిఅన్నింటి యొక్క లక్ష్యం, ఇది మర్చిపోవద్దు. మీ భర్త అంటే మీకు ఎంతఇష్టమో, ఎంతప్రేమో అంతఇష్టం, ప్రేమ భగవంతుడి మీద ఉంటే ఈజన్మలోనే మీకుమోక్షం వస్తుంది అని కబీర్ చెప్పాడు. ఏ మనిషికి చెడ్డ చేయాలి అని ఉండదు. కాని అందరూ చేస్తున్నారు. దీనికి కారణం ఏమిటి అంటే కోరిక, కోపం కారణం. జీవుడు పొరపాటు చేయటానికి కోరిక, కోపం ఇవి రెండే కారణం. గాంధీ గారిలో గొప్పతనం ఏమిటి అంటే ఆయన అందరిలోను మంచినే చూసేవారు. ఆయన దగ్గర మూడుకోతుల బొమ్మ ఉండేది. అదే ఆయన గురువు. ఒక కోతి చెవులు మూసుకుంటుంది., ఒక కోతి కళ్ళు మూసుకుంటుంది, ఒక కోతి నోరు మూసుకొంటుంది. అంటే చెడువినకు, చెడుచూడకు, చెడుమాట్లాడకు అని అర్థం. ఆయన ఎవరిని చూసినా వారిలో మంచినే



2A

స్మరిస్తున్నాము, కాని ఆయన ఒక్కసారి మనలను స్మరిస్తే చాలు మనకు శాశ్వతమైన స్థానం దొరుకుతుంది, మోక్షంలో ఊగిసలాడుతాము. అట్టివాడు భగవంతుడు. సందేహాలు అన్నీ అహంకారానికే వస్తున్నాయి. అహంకారం దేహం ఇవి రెండూ కలిసే ఉంటాయి. అహంకారం లేకపోతే దేహమే రాదు. అహంకారం పోగొట్టుకోవటానికి నీ దేహాన్ని ఉపయోగించుకో. దేహం ఉండగా ఎవరికైతే అహంకారం వేరుతో సహా నశించిందో వారిని జీవన్ముక్తులు అంటారు. ఈశ్వరానుగ్రహం లేకుండా అహంకారరహితస్థితిని మనం పొందలేము. మనం ఏదో ప్రయత్నం చేస్తాము, ఆ ప్రయత్నంతో పాటు ఈశ్వరానుగ్రహం ఉంటే మనం అహంకారం నుండి బయటపడతాము. ఆయన అనుగ్రహం లేకుండా మనం ఏదీ పొందలేము, ఆయనను పొందే అవకాశం కూడా లేదు. మనం చేసే ప్రయత్నమే ఆయన కృప క్రింద మారిపోతుంది. పాండవులు, కౌరవులు మనలోనే ఉన్నారు. మనలోని మంచిగుణాలే పాండవులు, చెడుగుణాలు కౌరవులు. మన హృదయంలో ఈ రెండు గుణాలకు ఎప్పుడూ యుద్ధం జరుగుతూ ఉంటుంది. అదే మనలో జరుగుతున్న కురుక్షేత్రం. ధర్మం అంటే జీవిత విధానం. ధర్మంలో ఒక భాగం దానం. పూర్వజన్మలో ఎట్టిదానము చేయనివాడు ఈ జన్మలో దరిద్రుడై పుడతాడు అని శాస్త్రం చెప్పింది. ఎంతోకొంత దానం చేస్తే వాడికి దారిద్ర్యం రాదు. మనకు లోభిత్వం ఉంటుంది, మరల పదిరూపాయలు దానం ఇవ్వాలని అనిపిస్తుంది. ఇవి రెండూ మనస్సులోనే పుడతాయి, ఈ రెండు పోట్లాడుకొంటాయి. లోభిత్వం నెగ్గితే వాడికి10 రూపాయలు ఇవ్వము. మనలో ఉన్నత్యాగగుణం నెగ్గింది అనుకోండి, లోభిత్వం ఓడిపోయింది అనుకోండి, అప్పుడు పది రూపాయలు వాడికి యిస్తాము. ఈ యుద్ధం అంతా నీలోపల జరుగుతుంది. ఇదే కురుక్షేత్రం. మనలో ఉన్న చెడుగుణాల మీద మంచి గుణాలు నెగ్గినవి అనుకోండి, అప్పుడు కూడా గర్వం పనికిరాదు. నీవు అన్నం తినేటప్పుడు కూడా భగవంతుడికి నమస్కరించుకొని అది భగవంతుడి ప్రసాదంగా తీసుకో. ప్రపంచంలో ఉన్నది ప్రతీదీ భగవంతుడిదే, నీ సొత్తు ఏదీ లేదు. నువ్వు ఎవరికైనా ఏదైనా ఇచ్చేటప్పుడు కృష్ణార్పణం అని ఇవ్వు. భగవంతుడు మనకు ఏదైనా ఇస్తే మనం ఇతరులకు ఇవ్వగలం కాని లేకపోతే ఏమీ ఇవ్వలేము. నీకు ఇచ్చింది కృష్ణుడు, పుచ్చుకొనేవాడు కృష్ణుడు అనుకొని చెయ్యి. నీవు ఏ పనిచేసినా దైవభావనతో చెయ్యి. అప్పుడు భగవంతుడి దయ నీకు కలుగుతుంది. నీవు దైవభావనతో పనిచేస్తూ ఉంటే కర్తృత్వం నశిస్తుంది. కర్తృత్వం నశించిన వెంటనే ఈశ్వరుడు నీకు స్వరూపంగా వ్యక్తమవుతాడు. గాంధీగారికి భయమనేది లేదు ఎందుచేతనంటే ఆయన జీవితంలో

జీవితంలో నీ ప్రవర్తనను తీర్చిదిద్దుకోవాలి. జరిగిపోయిన గొడవలు తలపెట్టవద్దు, వర్తమానకాలాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకొని భగవదనుభవం పొందటానికి ప్రయత్నం చెయ్యి. భూతకాలంలో నీవు జీవిస్తే చేతిలో ఉన్న వర్తమానకాలం జారిపోతుంది అని బాపూజీ చెప్పారు. పూర్వజన్మలలో మనం సత్కర్మ చేసి ఉంటే మనకు భగవంతుడు చెప్పిన మాటలు అర్థమవుతాయి. మనం రోజూ గీత చదువుతున్నాము కాని దాని విలువ మనకు తెలియటం లేదు, భగవంతుడు చెప్పిన మాటలు మనకు అర్థం కావటంలేదు. వాటిని అర్థం చేసుకొనే వివేకం గాని, పుణ్యబలం గాని, విచక్షణ గాని, పవిత్రత గాని, యోగ్యత గాని కించెత్తు కూడా మనకు లేదు. ఉన్నదేదో ఉంది. దానితో అనుసంధానం పెట్టుకోండి. అజ్ఞానం అనేది ఈ ప్రపంచంలో ఎక్కడా లేదు. ఉన్నది జ్ఞానమే. నీవెవరో నీకు తెలియకపోవటమే అజ్ఞానం, అది తెలిస్తే జ్ఞానం.

భగవంతుడు అనేవాడు ఒకడు ఉన్నాడు అని గురువు చెపుతాడు అనుకోండి, ఆ శిష్యుడికి పరిపూర్ణమైన విశ్వాసం కలిగింది అనుకోండి వాడికి పూర్వజన్మలో పుణ్యబలం ఉంది అని అర్థం. భగవంతుడు ఉన్నాడని మనం నోటితో చెపుతున్నాము, హృదయంలో లేడు అనుకొంటున్నాము ఇలా ఊగిసలాడుతున్నాము. ఈశ్వరుడు ఉన్నాడు అనే ధృడనిశ్చయం మనకు లేదు. అందరి హృదయాలలో అంతర్యామిగా ఉండి, వారి ప్రారబ్దమునననుసరించి ఆడిస్తున్నాను అని భగవంతుడు చెపుతున్నాడు. భగవంతుడికి మన మీద ఎంత ప్రేమ ఉందో అంత ప్రేమ ఎవరికీ మన మీద ఉండదు, అది మర్చిపోకండి. నీకు గాఢనిద్రలో సంశయాలు లేవు, ఏ గొడవా లేదు. ఇప్పుడు సంశయాలు వస్తున్నాయి. ఈ సంశయాలు ఎవరికి వస్తున్నాయి? అహంకారానికే ఈ సంశయాలు వస్తున్నాయి. అహంకారం ఉంటే అంతా ఉంది, అహంకారం లేకపోతే ఏదీ లేదు. నేను ఉంటే నువ్వు ఉన్నావు, నువ్వు ఉంటే వాడు ఉన్నాడు. నేనే లేనప్పుడు అంతా శుద్ధచైతన్యమే, అంతా బ్రహ్మమే, ఉన్నది ఒక్కటే అదే చైతన్యము. నేను మనస్సుకు, బుద్ధికి, దేహానికి పరిమితమై ఉంటుంది. పరిమితులు లేని శుద్ధచైతన్యం అనుభవంలోనికి వచ్చేవరకు ఈ శవాలను మోయటం నీకు తప్పదు. మనం ఈశ్వరుడితో అనుసంధానం పెట్టుకోవాలి. దురదృష్టం ఏమిటి అంటే ఆయనపట్ల విశ్వాసంలో మనకు కొరత ఉంది, పరిపూర్ణమైన విశ్వాసం మనకులేదు. ఏ గంటకు ఆ గంట మనకు అనుమానం. మన హృదయంలోనే బంగారం ఉంది కాని ఇక్కడ లేదు అని ఎక్కడో వెతుకుచున్నాము. అదే మాయ. భగవంతునికి తెలియనిదంటూ ఏమీ లేదు. ఆయనకు అంతా తెలుసు. మనం భగవంతుడిని





చూసేవారు, ఎవరిలోనైనా ఏదైనా దోషం కనబడితే ఆ దోషం నుండి ఆ జీవుడిని విడుదలచేయమని రాముడిని ప్రార్థించేవారు. ఒకసారి ఆయన రైలులో ప్రయాణం చేసేటప్పుడు ఆబోగీలో వర్షం కురుస్తోంది. అప్పుడు టి.సి. ఏమి చెప్పాడు అంటే బాపూజీ మీరు ప్రక్కబోగీలోనికి మారిపోండి అన్నాడు. నన్ను ఒక్కడినే మారిపొమ్మని చెబుతున్నావు, ఈ పెట్టెలో ఉన్న మిగిలినవారి మాట ఏమిటి అని గాంధీగారు అడిగారు. అంటే సామాన్యమానవుడితో ఆయనకు అంత తాదాప్యం. సాధారణంగా ఇప్పుడు నాయకులు అంతా తమ తరువాత తమ వారసులకు ఆ పదవులు చేయాలి అనుకొంటున్నారు. కాని గాంధీజీ ఆయన పదవులు ఆశించలేదు, ఆయన వారసులకు కూడా మీరు పదవులు ఆశించవద్దు, ప్రజాసేవ చేయండి అని చెప్పారు. బాపూజీ రోజూ భగవద్గీతను అధ్యయనం చేసేవారు, ఆహార నియమం పాటించేవారు, ఆయన ఎన్నో కష్టాలు పడ్డాడు, ఎన్నో అవమానాలు భరించాడు అందువలన ఆయన మహాత్ముడయ్యాడు.

ఆలోచించి పనిచేయటం, ఆలోచించి మాట్లాడటం కూడా యజ్ఞంతో సమానము. ఆహారనియమం కూడా యజ్ఞంతో సమానం. మనస్సును నియమించుకోవటం కూడా యజ్ఞంతో సమానము. ఈ యజ్ఞాలను ఆచరిస్తే నీ బుద్ధిలో ఏమైనా దోషాలు ఉంటే ఇప్పుడే ఇక్కడే ఆ దోషాల నుండి విడుదలపొందుతావు, శాంతినిపొందుతావు అని భగవంతుడు చెపుతున్నాడు. మనం ఏ యజ్ఞాన్ని ఆచరించటంలేదు. మనకు ప్రాణాయామం లేదు, సత్పురుషుల సహవాసం లేదు, శాస్త్రాన్ని అధ్యయనం చేయటం లేదు, మనస్సును నియమించుకోవటంలేదు ఇంక బుద్ధిలో ఉన్న దోషాలనుండి ఎలా విడుదల పొందుతాము. ధర్మాన్ని ఆచరించకుండా, మీ డ్యూటీ మీరు శ్రద్ధగా చేయకుండా కేవలం విచారణ చేసినా దొంగనేను నశించదు. బయట పూర్ణం, లోపల పూర్ణం అంటే బయట నీవు చేసేపని శ్రద్ధగా ప్రేమగా చేయాలి. అలా చేయటం వలన లోపల నీ మనస్సు పవిత్రం అవ్వాలి. దేశభక్తి మంచిదే, దేశభక్తి వలన హృదయం విశాలమవుతుంది, మనస్సు పవిత్రమవుతుంది. పవిత్రమైన మనస్సుకు దైవభక్తి పడుతుంది. దైవభక్తి కుదిరినప్పుడు దైవమే మీకు స్వరూపంగా వ్యక్తమవుతాడు. ఎట్టిపరిస్థితులలోను వినయం విడిచి పెట్టకూడదు. బాహ్యంగా ఏదో కలిసివచ్చింది అని వినయం విడిచిపెడితే కలిసివచ్చింది ఎలాగూ పోతుంది, చనిపోయిన తరువాత అవినయం మన కూడా వస్తుంది. లోపల జ్వరం పెట్టుకొని నాకు ఆకలి లేదు అంటే ఆకలి ఎలా ఉంటుంది. అలాగే లోపల అహంభావన పెట్టుకొని నాకు అనుగ్రహం

తెలియటంలేదు అంటే అనుగ్రహం ఎలా తెలుస్తుంది. అహంభావన తగ్గేకొలది అనుగ్రహం నీకు తెలుస్తుంది. మీ అందరికి జ్ఞానం కలగాలని, మీ పనులు మీరు సక్రమంగా నిర్వర్తించుకోవాలని తప్ప ఏదో దేవుడికి భక్తులుగా తయారు చేయటం మా ఉద్దేశం కాదు. సత్యాన్ని ఒక రూపానికి, నామానికి పరిమితం చేయవలసిన పని మాకు లేదు. మీరు సుఖంగా, శాంతిగా లేరుఅనుకోండి మీరు ఏదేవుడికి భక్తులయితే ఎవరికి కావాలి. వైద్యం పెద్ద హాస్పటల్‌లోనే చేయించాము కాని చనిపోయాడు అంటే ఆ మాటకు అర్థం ఏమిటి?

యజ్ఞాలలో జపయజ్ఞం నేను అని భగవంతుడు చెప్పాడు. మీరు జప, ధ్యానములు విడిచిపెట్టవద్దు. వాటి వలన మీరు పవిత్రులౌతారు. మీకు ఇష్టమైన దేవత యొక్క నామాన్ని, రూపాన్ని జపించుకోండి, ధ్యానించుకోండి. రూపాలు, నామాలు తేడా గాని లోపలఉన్న వస్తువు ఒక్కటే. కుండ దళసరి ఎక్కువగా ఉంటే తక్కువ నీరు పడుతుంది. అలాగే దేహభావన ఎక్కువగా ఉంటే లోపల ఇరుకైపోతుంది. మనం వేసుకొనే బట్టలతో గాని, మన కులంతోగాని, మతంతోగాని జ్ఞానానికి ఎట్టి సంబంధంలేదు. జ్ఞానానికి ఇవి ఏమీ అక్కరలేదు. మనం అప్రధానమైన విషయాలు వేసుకొని తిరుగుతాము. జ్ఞానం ఇవ్వటానికి నీవు ఎంతవరకు పవిత్రుడవు అయ్యావు అనేది భగవంతుడు చూస్తాడు. మనం పవిత్రతను వదిలేసి అప్రధానమైన గొడవలతో ఉంటున్నాము. ఎవడైతే పరమపవిత్రుడో వాడికి లోపల ఉన్న సద్వస్తువు ఎఱుక పడుతుంది. అంతవరకు ఈదేహం ఒక్కటే నిజం అనుకొని ఈ శవాన్ని వేసుకొని తిరుగుతూ ఉంటాము, శవబుద్ధి మనలను పీడించేస్తుంది. ప్రతీ మనిషికి ఏదోరకమైన తలంపులు వస్తున్నాయి. లోపల వ్యక్తి లేకపోతే తలంపులు రావు. ఆ వ్యక్తి ఎవరు? అక్కడకు వెళ్ళి విచారణ చెయ్యండి. ఏదో బురదరాసుకొని తిరుగుతాను అంటావు ఏమిటి? లోపల ఉన్నవాడు ఎవడు, వాడి మూలం తెలిసే వరకు మీకు బ్రహ్మానుభవం కలుగదు, ఇందులో రాజీలేదు, గురువు నీలోపలే ఉన్నాడు. నీలో ఉన్న దోషాలు నీకంటే గురువుకు బాగా తెలుసు. ఆ దోషాలనుండి ఎలా విడుదల చేయాలో, నీకు నొప్పి లేకుండా వాటిని ఎలా తొలగించాలో గురువు చూసుకొంటూ ఉంటాడు. తల్లితండ్రులు మనకు బట్టలు ఇస్తారు, ధనం ఇస్తారు కాని నిన్ను బంధంలోనుండి, అజ్ఞానంలోనుండి విడుదల చేసేవాడు ఆచార్యుడు మాత్రమే. ఆచార్యుడు ఋణం మనం తీర్చుకోలేము. రమణ మహర్షికి మాకు ఉన్న సంబంధం జన్మాంతరఅనుబంధం. ఎవరో మహాత్ములు చెపితే వినటం వలన



3A

ఏమిటి? మనస్సు యొక్క ప్రయోజనం ఏమిటి? వాక్కు యొక్క ప్రయోజనం ఏమిటి? నువ్వు సత్యానుభవం పొందటానికి ఈ శరీరాన్ని, మనస్సును, వాక్కును మేగ్జిమమ్ ఉపయోగించుకోవాలి, అంతకు మించి వీటి ప్రయోజనం ఏమీలేదు. కేవలం అన్నంతినటానికి, బట్ట కట్టుకోవటానికి మనం ఇక్కడకు రాలేదు. మనస్సును, వాక్కును, శరీరాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకొని నీ హృదయంలో అంతర్యామిగా ఉన్న నారాయణుడిని దర్శించాలి. అదే నీ జీవిత గమ్యం. మీరు సాధనలో అభివృద్ధిలోనికి రావాలంటే ఇప్పుడే ఇక్కడే ఈ దేహంలో ఉండగానే మీరు మోక్షం పొందాలంటే వైకుంఠంలో ఉన్న నారాయణుడిని తీసుకొని వచ్చి మీ జీవితంలో ఒక భాగంగా చేసుకొంటే మీ హృదయంలో ఉన్న నారాయణుడు మీకు స్వరూపంగా వ్యక్తమవుతాడు. నారాయణుడు ఎక్కడో ఉన్నాడు అనుకొంటే కోటి జన్మలు ఎత్తినా మీరు ఆయనను పొందలేరు. ఆయన మీద మనకు పరిపూర్ణమైన విశ్వాసం ఉండాలి. దైనందిన జీవితంలో మనం నారాయణుడిని స్మరిస్తూ, ఆయన చెప్పినట్లు మనం జీవిస్తూ, ఆయనను మన జీవితంలో ఒక భాగంగా చేసుకొంటూ ఆయనను అనుభవంలోనికి తెచ్చుకోవాలి. అదే మన జీవితలక్ష్యం. రహస్యం అంతా మనస్సులో ఉంది. నిన్ను పాడుచేసినా నీ మనస్సే, నిన్ను బాగుచేసినా నీ మనస్సే. అందువలన మనస్సును జాగ్రత్తగా ఉపయోగించుకొంటేగాని మనోమూలంలో ఉన్న నారాయణుడు మనకు వ్యక్తం కాడు.

జపధ్యానములు విడిచిపెట్టవద్దు. వైరాగ్యాన్ని ఆశ్రయించి ఉండు. జప, ధ్యానములు చేసినా మనస్సు బాహ్యముఖానికి వెళ్ళిపోవటానికి కారణం మనకు ఉండవలసినంత వైరాగ్యం లేదు. ఉండవలసినంత వైరాగ్యం మనకు ఉంటే జపధ్యానములు ఫలితాన్ని ఇస్తాయి, సఫలమవుతాయి అని భగవంతుడు చెప్పాడు. తినటం కోసం బ్రతకకూడదు, బ్రతకటం కోసం తినాలి. రోగి తన రోగం తగ్గటానికి ఏ విధంగా అయితే ఔషదాన్ని నియమంగా తీసుకొంటాడో అలాగే ఆకలి అనే రోగం తగ్గటానికి నీకు ఎంతవరకు ఆహారము అవసరమో అంతవరకే ఆహారం తీసుకో అని ఆచార్యులవారు చెప్పారు. నీకు తెలివి ఉంటే, వివేకం ఉంటే వాటిని ఉపయోగించి, అన్ని విధముల ప్రయత్నం చేసి అంతర్యామిగా ఉన్న ఈశ్వరునికి పూర్ణశరణాగతి చెందితే, ఆయన ఇష్టమే నా ఇష్టం అని మినహాయింపులు లేకుండా ఆయనకు శరణాగతి చెందితే నీకు శాశ్వతశాంతిని ఇవ్వటమే కాదు, మరల ఈ భూమి మీదకు రావలసిన పనిలేకుండా మోక్షాన్ని నీకు ప్రసాదిస్తాడు అని భగవంతుడు చెప్పాడు. నువ్వు చేస్తున్న పని, నువ్వు మాట్లాడే మాట సత్యసాక్షాత్కారానికి సహకరించాలి. దైనందిన

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 6-10-02, గొల్లలమామిడాడ

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

భగవద్గీతలో పరమాత్మ అర్జునుడితో ఏమని చెప్పాడంటే ఇప్పుడు నీకు చెబుతున్న ఈ గీతా శాస్త్రాన్ని మొదటి సూర్యునికి ఉపదేశించాను అని చెప్పాడు. అటువంటి సూర్యదేవుని ఆలయానికి ఇప్పుడు మనం విచ్చేసాము. సూర్యనారాయణమూర్తి ఆరోగ్య ప్రదాత. మన శరీరం మట్టితో ఎలా చేయబడిందో అలా సూర్యనారాయణమూర్తి శరీరం అగ్నితో చేయబడింది. మనకున్న దేవతలలో సూర్యనారాయణమూర్తి ఒకరు. ఉన్నది ఆత్మ, లేనిది దేహం. కాని మనం ఆత్మలేదనుకొంటున్నాము, దేహం ఉంది అనుకొంటున్నాము. ఇదే మాయ. మన అవగాహనలో ఉన్నలోపం అంతా ఇక్కడే ఉంది. ఆత్మకు మరోపేరే సత్యం. అది పారమార్థికమైనది, ప్రకృతికి అతీతమైనది. మీకు నాకు దేవతలకు, సమస్త సృష్టికి ఆధారంగా ఉన్నది అదే. ఈ ప్రపంచానికి ఆధారంగా ఉన్నది సత్యమే కాబట్టి అదే నా జీవితగమ్యం అన్నారు గాంధీజీ. సత్యాన్ని అనుభవంలోనికి తెచ్చుకోవటానికి మార్గం అహింసా సిద్ధాంతం అని గాంధీ చెప్పారు. మనం దేశానికి సేవ చేసినా, తోటిమానవుడికి సహాయ సహకారములు అందించినా, అహింసా సిద్ధాంతాన్ని అవలంభించినా, సజ్జన సాంగత్యం చేసినా వీటి అన్నింటి యొక్క ప్రయోజనం సత్యసాక్షాత్కారమే. ఆహారనియమంలో గాని అహింసా సిద్ధాంతాన్ని అవలంభించటంలో గాని ఆయన రాజీ పడలేదు. ఆహార నియమంలో గాంధీజీ మనందరికి ఆదర్శం. సమాజంలో త్యాగం, సహనం ఎక్కడా కనబడటం లేదు. త్యాగి కానివాడికి గీత అసలు అర్థం కాదు. మన సాధనలో ఆహారనియమం, సజ్జన సాంగత్యం చాలా ముఖ్యమైనవి. ఏకాంతవాసం జీవితంలో ఎంతో కొంత అవసరం. ఎప్పుడూ పదిమందితో కలిసి ఉండటం కాదు, రోజులో ఒకగంట అయినా ఏకాంతవాసం చెయ్యడం మంచిది. మనకు ఆహారం ఎంతవరకు అవసరమో అంతవరకే తీసుకోవాలి గాని అతి పనికిరాదు. అతిగా తింటే యోగం సిద్ధించదు. వాక్కు, కాయము, మనస్సు వీటిని జాగ్రత్తగా నియమించటం నేర్చుకో. ఈ మూడింటిని నియమించుకోకపోతే అంతర్యామిగా ఉన్న నారాయణుడు గోచరించడు. మాట మృదువుగా హితవుగా ఉండాలి. నీవు మాట్లాడేమాట ఇతరులకు శాంతిని కలుగజేయాలి. ఇతరులు ఉద్రేకంగా మాట్లాడుతూ ఉన్నా నీవు ఉద్రేకపడవద్దు, ఆలోచన విడిచిపెట్టవద్దు. ఆలోచన లేనివాడు భౌతికంగా కాని, అధ్యాత్మికంగా కాని అభివృద్ధిలోనికి రాలేడు. అసలు ఈ శరీరం యొక్క ప్రయోజనం



4

గాని, చదవటం వలన గాని కలిగిన అనుబంధం కాదు. కలలో కనబడి నేను ఫలానా అని చెప్పి మాట్లాడి వెళ్ళిపోతే నమ్ముతానో లేదో అని ముద్దు కూడా పెట్టుకొని, ఆ ముద్దు ఎలా ఉంది అంటే భౌతికంగా పెట్టుకొన్న దాని కంటే చాలా బలంగా ఉంది, మూడు రోజులు అలా తుడుచుకొంటూనే ఉన్నాను, అక్కడ తడి ఉండి పోయింది, అది జన్మాంతర అనుబంధం. మనకు జ్ఞానం కలిగేవరకు గురువు మనలను వెంటాడుతూనే ఉంటాడు. జీవితాన్ని ఎప్పుడు, ఎక్కడ ఎలా మలుపు తిప్పాలో గురువు చూసుకొంటాడు. గురువు మనలను విడిచిపెట్టినట్లు ఒకోసారి మనకు అనిపిస్తుంది గాని దగ్గరకు తీసుకొని గట్టిగా కౌగిలించుకోవటానికే అలా చేస్తాడు. అది తెలిసినవాడు ధన్యుడు, గురువు నవ్వు అది మామూలు నవ్వుకాదు, అది ఆత్మయొక్క నవ్వు. గురువు చూపు. అది మామూలు చూపుకాదు, మాంసపు నేత్రాలకు సంబంధించిన చూపుకాదు, అంతా తానైన చూపు. రమణమహర్షి గారి జీవితంలో ఎవరిని వీడు తన శిష్యుడు అని చెప్పలేదు, అంతా తానే అయినప్పుడు ఇంక శిష్యుడు ఎవడు ఉన్నాడు. భగవంతుడిని అదికావాలి, ఇదికావాలి అని అడుగకూడదు, అలా అడగకుండా మనం ఉండలేకపోతున్నాము. మనకు ఏది మంచిదో మనకంటే బాగా గురువుకు తెలుసు. జన్మాంతరంలో అనుబంధం లేకపోతే గురువు మీద మనకు ఆప్యాయత, గౌరవం కలుగదు. ఎవరి అనుగ్రహం వలన మనకు సకలము తెలియబడతాయో, చివరకు ఆత్మజ్ఞానం కూడా కలుగుతుందో ఆయనే మన గురువు. మనకు ఎప్పుడైనా సుఖం వచ్చినా అది గురువు అనుగ్రహమే. దు:ఖం వచ్చినా అది కూడా గురువు అనుగ్రహమే. దు:ఖం అంటే ఎవరికి ఇష్టం ఉండదు, మాకు దు:ఖం రాకూడదు అనుకొంటారు. గురువు దు:ఖాన్ని కూడా పంపిస్తాడు. మీరు అంగీకరించినా అంగీకరించకపోయినా భగవంతుడు చెప్పిన ఈ మాటలను మీ ముందు ఉంచుతున్నాను. సుఖంలో కంటే దు:ఖంలోనే మనిషి తొందరగా పవిత్రుడవుతాడు. ఇది వ్యాపారం కాదు. ఈ మాట మీకు నచ్చినా, నచ్చకపోయినా భగవంతుడు చెప్పిన మాటలను మీ ముందు ఉంచుతున్నాను. మీకు ఏరకమైన బాధ వచ్చినా, దు:ఖం వచ్చినా అది గురువుకు తెలియకుండా రావటంలేదు. అది ఎందుకు వచ్చింది అంటే మీ మీద కోపంతో కాదు, మిమ్మల్ని పవిత్రులను చేయటానికే ఆయన కావాలనే దు:ఖాన్ని పంపాడు. వాడే గురువు, కాని అది మీకు తెలియదు.

హృదయంలో ఏదో ఉంది అంటున్నారు. అది మాకు కనబడటంలేదు అని అడుగుతున్నారు. మీ కళ్ళకు కనబడేది అంతా నిజమా? మీ కళ్ళ ద్వారా చూసేవాడు ఎంత

నిజమో, చూడబడేది కూడా అంతే నిజం. భగవంతుడు మీకూడానే ఉంటాడు, కనబడి వెళ్ళిపోవటం కాదు, మీకు స్వరూపంగానే వ్యక్తమవుతాడు. కాని ఒక్క విషయం మర్చిపోవద్దు. మీకు ఏదైనా కష్టాలు వస్తే మీ మనస్సును పాడుచేసుకోవద్దు. మీరు అరుణాచలం వెళ్ళినా, కాశీ వెళ్ళినా, మక్కా వెళ్ళినా మీరు ఎక్కడికి వెళ్ళినా మీ మనస్సు మీ కూడా వస్తుంది. నేను జపం చేసుకొందాము అన్నా, ధ్యానం చేసుకొందాము అన్నా మా ఇంట్లోని వారు అడ్డువస్తున్నారు అన్నాడు ఒకడు. దీనికి భగవాన్ ఏమిచెపుతున్నారు అంటే నీకు మీ ఇంట్లోనివారు అడ్డురావటంలేదు, నీ మనస్సే అడ్డువస్తోంది. వారు ఏమీ చేయటంలేదు, నీ మనస్సే నీకు అపకారం చేస్తోంది. అది తెలియక అమాయకులను పట్టుకొని తిడుతున్నావు. మాయ అంతా మనస్సులోనే ఉంది, మనస్సు నశిస్తే గాని మాయ నశించదు. ఆనందం మన హృదయంలోనే ఉంది. ఈ ఆనందం పొంగి మన సహస్రారమును ముంచినప్పుడు భగవంతుడు వచ్చి మన ఎదురుగా ఉన్నా మనకు చూడాలని అనిపించదు. అటువంటి ఆనందస్థితిని ఇప్పుడే, ఇక్కడే, ఈ శరీరంలో ఉండగానే మనం పొందాలి, అదే జ్ఞానం. ఒక జ్ఞాని ప్రక్కన మనం కూర్చోవచ్చు కాని లోపల ఆయన ఎక్కడ ఉన్నాడో, మనం ఎక్కడ ఉన్నామో? మనకు ఎంతవరకు అర్హత ఉందో అంతవరకే మనకు అర్థమవుతుంది. అందుచేతనే ఏసు చెబుతాడు అర్హతలేని వారి దగ్గర మంచిమాటలు కూడా చెప్పకండి. మీరు మంచి చెప్పినా వారు చెడ్డగా అర్థం చేసుకొనే ప్రమాదం ఉంది అని చెప్పాడు. భగవంతుడిని ప్రార్థించగా ప్రార్థించగా ఆయనే గురురూపంలో వచ్చి, మనకూడా ఉండి, మనలను గైడ్ చేస్తాడు. మనం చేసే సాధనలు, పూజలు, జపాలు, గుడులు చుట్టూ తిరగటాలు ఇవి అన్నీ రెండవపక్షం, అత్యంత ప్రధానమైనది గురువు అనుగ్రహం మాత్రమే. మనస్సును స్వాధీనం చేసుకోమంటున్నారు. ఏనుగుకు ఎంతబలం ఉందో మనస్సుకు అంతబలం ఉంది. దానిని స్వాధీనం చేసుకోవటం అంతతేలిక కాదు, చాలా కష్టం, అని భగవాన్‌తో అంటే మనస్సును స్వాధీనం చేసుకోవటం కష్టమే. ఏనుగుకు ఎంతబలం ఉందో దానికి అంతబలం ఉంది కాని గురువు అనుగ్రహం అనే సింహం ముందు మనస్సు అనే ఏనుగు అణిగిపోతుంది. మనం నిరంతరం ఈశ్వరచింతనలో ఉండాలి. కష్టాలు వచ్చినప్పుడు భగవంతుడిని చింతించి, సుఖాలు వచ్చినప్పుడు వదిలి వేయటం కాదు.

మీరు ఎప్పుడైనా దీక్షలు ఇస్తారా అని ఒకరు భగవాన్‌ను అడుగుతున్నారు. భగవాన్ ఊరక ఉన్నారు. ప్రక్కన కూర్చున్నవారు అంటున్నారు. మంత్రం ఇవ్వటానికి ఆయనకంటే



4A

బాగుంది అంటే పొంగువస్తుంది. మీకు సంతోషం వచ్చినా అదీ ఉద్రేకమే, బాధ వచ్చినా అదీ ఉద్రేకమే. మనస్సును ఉద్రేకాలనుండి తప్పించాలి అప్పుడుగాని మనస్సుకు లోచూపు కలుగదు. మీరు వైరాగ్యాన్ని కాపాడుకోండి, వైరాగ్యం కూడా సంపదతో సమానము. లోపల ఉన్న సద్వస్తువు మీద మీకు ప్రేమ కలగాలి, ప్రీతి కలగాలి. ఈ ప్రవచనాల యొక్క ప్రయోజనం అదే, ఈ జ్ఞానయజ్ఞాల యొక్క ప్రయోజనం అదే. శాంతి, ఆనందం శాశ్వతం అయ్యే వరకు, జీవితానికిచావుకు భేదంలేనిస్థితి మీకు తెలిసేవరకు మీ మనస్సును మీరు నమ్మవద్దు. అన్ని విధముల ప్రయత్నంచేసి మనస్సును స్వాధీనంలోనికి తెచ్చుకోండి. మనస్సు స్వాధీనం లోనికి రావాలంటే సాధ్యమైనంత వరకు శాంతిని కాపాడుకోండి. శాంతిని కాపాడుకొంటూ ఉంటే బయటనుండి కష్టాలు వచ్చినా అవి కష్టాలక్రింద కనబడవు, కష్టాలు కూడా ఆనందంగా మారిపోతాయి. శాంతిని కాపాడుకొంటే లోపల ఉన్న దుర్వాసనలతో పోరాడే శక్తి నీకు కలుగుతుంది. నీ హృదయంలో ఉన్న భగవంతుడు నీ అనుభవానికి అందుతూ ఉంటే బయటవారు దేవుడు ఉన్నాడు అని చెప్పినా దేవుడు లేడు అని చెప్పినా ఆ గోల నీకు ఏల? లోపల ఉన్న భగవంతుడు నీ ఇంద్రియాలకు, నీ మనస్సుకు అందక పోవచ్చు, కాని వాడు అనుభవైక వైద్యం, నీ అనుభవానికి అందుతాడు. వాసన నిశ్శేషంగా నశించినప్పుడు అది నీకు ప్రత్యక్షంగా తెలుస్తుంది. కారణంలేని భక్తి మీకు వస్తే భగవంతుడు మిమ్మల్ని చూసి పొంగిపోతాడు. మీ భక్తిని, ఆప్యాయతను భరించలేక మీకు వ్యక్తమవుతాడు, మీకు కట్టుబడతాడు. అంతటా వ్యాపించిఉన్న పరమేశ్వరుడే మీకు కట్టుబడతాడు అంటే ఏమౌతుంది. సముద్రం వచ్చి బుడగలో కలుస్తుంది అదే కబీర్ చెప్పాడు. బుడగ వెళ్ళి సముద్రంలో కలుస్తుంది అనుకొంటున్నారు కాని సముద్రం వచ్చి బుడగలో కలుస్తోంది అని చాలా మందికి తెలియటం లేదు అంటాడు కబీర్. శివుడు వచ్చి కనబడితే ఏమైనా కోరుకొంటావా అని రంగన్ భగవాన్‌ను అడిగితే కోరుకొంటాను, నీవు ఎప్పుడూ నాకు కనబడవద్దు అని కోరుకొంటాను అన్నారు భగవాన్. మహాభక్తులకు కూడా ఈ విషయం అర్థమవ్వటం కష్టం. కనిపించేవాడు ఎంత కాలం ఉంటాడు? ఎలా వచ్చాడో అలా వెళ్ళిపోతాడు. ఈశ్వరుడు మనకు స్వరూపంగా వ్యక్తమవ్వాలి.

ఏది వచ్చినా వాటి మీద మీకు లక్ష్యమే ఉండదు. అదృష్టంవచ్చినా మీకు లక్ష్యంలేదు, దురదృష్టం మిమ్మల్ని వెంటాడినా మీకు లక్ష్యంలేదు. ఎందుచేతనంటే అదృష్టం మీరు కాదు దురదృష్టం మీరు కాదు అని మీకు తెలుస్తూ ఉంటుంది. లోపల శాంతిస్థానం నీకు దొరికినప్పుడు బయట ఏ గోల వస్తే నీకు ఏమిటి? బయట మనుషులు ఎలా ఉన్నా వారు మంచిగా ఉన్నా, చెడుగా ఉన్నా నీకు లక్ష్యమే ఉండదు. మీ మీద ఎవడైనా ఉమ్మివేస్తే ఎలా ఉంటుంది? ఒకసారి ఎవడో భగవాన్ మీద ఉమ్మివేసాడు. వాడు పదినిమిషాలు ఆలోచించుకొని నేను పొరపాటు చేసాను, మీరు మరల నామీద ఉమ్మివేయండి అని భగవాన్‌తో అన్నాడు. నీ మీద ఉమ్మివేయటం వలన నాకు సంతోషం వస్తే ఉమ్మి వేస్తాను కాని నీమీద ఉమ్మివేయటం వలన నాకు సంతోషం రాదు అందువలన వేయను అని చెప్పారు. ఉమ్మివేస్తే ఏమిటి? ఉమ్మి వేయకపోతే ఏమిటి? వాటి మీద లక్ష్యమే లేదు.

మనకు తెలిసినా తెలియకపోయినా మనం ఆత్మలోనే ఉన్నాము కాని ఒక్కటే తేడా అది తెలిస్తే సుఖం, తెలియకపోతే దు:ఖం. మనస్సుకు చాపల్యం ఎక్కువగా ఉంది దానిని నియమించుకోవటానికి ఏదైనా ఉపాయం చెప్పండి అని అడిగితే నీవు కానిదానితో నీవు పొత్తు పెట్టుకొంటున్నావు, నీవు ఏదైతే అవునో దానితో పొత్తు పెట్టుకోవటం మాని వేసావు. అందుకే ఈ గోలఅంతా. నీవు ఎవరు? నీ హృదయంలోఉన్న మరణంలేనివస్తువేనీవు. నీకు దానితో పొత్తులేదు. ఇవాళ పచ్చగా ఉండి రేపు ఎండిపోయే అన్ని గొడవలతో పొత్తు పెట్టుకొంటున్నావు. ఇంక మనస్సు శాంతిగా ఎలా ఉంటుంది? నీవు కాని విషయాలతో పొత్తు పెట్టుకొంటున్నావు కాబట్టి దానికి అశాంతి వస్తోంది. నీవు ఏదైతే అవునో దానితో అనుబంధం పెట్టుకో అప్పుడు దాని చాపల్యం ఆగిపోతుంది, అప్పుడు మనస్సు నశిస్తుంది కూడా, బాహ్య విషయాలతో నీకు సంబంధం తగ్గాలంటే నీకు వైరాగ్యం ఉండాలి. మనం సాధన చేసినా మనకు జ్ఞానం కలగకపోవటానికి కారణం ఏమిటి అంటే మనకు వైరాగ్యం లేకపోవటం. మనం ఎంతో కొంత సాధన చేస్తున్నాము కాని మనకు ఉండవలసినంత వైరాగ్యం లేదు పరిపూర్ణమైన వైరాగ్యం ఉన్నవాడికి అసలు మనస్సు బాహ్యముఖానికి వెళ్లదు. మనకు జ్ఞానం కావాలి గాని గొప్పలు, గౌరవాలు ఎందుకు? మరణానంతర జీవితంలో ఈ గొప్పలు ఏమీ మనకు సహకరించవు. ప్రతీ చిన్నవిషయానికి ఉద్రేకం పడవద్దు. గాంధీగారు ఎన్నో అవమానాలు భరించాడు కాబట్టి ఆయన మహాత్ముడు అయ్యాడు. మీ ఇంట్లో వారు కూర బాగాలేదు అంటేనే మీకు కోపం వచ్చేస్తుంది. అది చాలా చిన్నవిషయం. కూర





వేరుగా ఏదైనా ఉంటే కదా. అంతా తానే అయినప్పడు ఎవరికి మంత్రం ఇస్తాడు. ఎవడో అజ్ఞానంలో బాధపడుతున్నాడు అనుకొన్నప్పుడు వాడికి మంత్రం ఇవ్వటం, అంతా తానే అయినప్పుడు ఎవరికి ఇస్తాడు. వాడు జ్ఞాని, వీడు అజ్ఞాని అని భగవాన్ ఎప్పుడూ చెప్పలేదు. ఉన్నది ఒక్కటే, ఉన్నది చైతన్యమే. నీవు ఎవరో నీకు తెలియకపోయినా చైతన్యమే, తెలిసినా చైతన్యమే. వీరు నా శిష్యులు, వీరిని అనుగ్రహిస్తాను అని ఏమీ లేదు. అలా అని దయలేదు అనుకోవద్దు. వీరు, వారు అని లేకుండా వారి దయ, వారి అనుగ్రహం సర్వవ్యాపకం, అది ప్రత్యేకంగా ఒకవ్యక్తికి పరిమితమై ఉండదు. అర్హత ఉన్నవాడు అనుగ్రహన్ని గ్రహిస్తాడు., అర్హత లేనివాడు గ్రహించలేడు కాని అర్హత లేని వాడి మీద కూడా అనుగ్రహం ఉంది. అది గుర్తించినవాడు ధన్యుడు అని ప్రక్కన ఉన్నవారు చెబుతున్నారు. మేము శాస్త్రాలు చదువుతున్నాము దాని వలన ఉపయోగం ఉంటుందా అని అడిగితే నీలోపల సత్యవస్తువు ఒకటి ఉంది, నీ మనస్సుకు దేహానికి అతీతంగా మరణంలేని వస్తువు ఒకటి ఉంది అని గ్రహించటానికి శాస్త్రాలను అధ్యాయనం చేయటం మంచిదే. నాకు బుద్ధి ఉందికదా ఆత్మజ్ఞానసముపార్జనకు అది సహాయపడుతుందా అని అడుగుతున్నారు. వాడు నిజంగా వివేకవంతుడు అయితే, ఇది సత్యం ఇది అసత్యం అని వాడికి తెలుస్తూ ఉంటే తన బుద్ధిని ఉపయోగించి దానిని హృదయంలో ఐక్యం చేయటమే బుద్ధి యొక్క ప్రయోజనం. తెలివి తక్కువవారు అక్కరలేని ఆలోచనలు బుర్రలోనికి తెచ్చుకొంటారు. ఆలోచన లేని పనులు చేస్తారు. వారు పాడైనా ఫరవాలేదు, సమాజాన్ని పాడుచేస్తారు. నీకు ఎంత ధనం ఉన్నా, ఎంత చదువు ఉన్నా, ఎంత కీర్తి ఉన్నా నీ బుద్ధి పాడైపోతే నీవు ఎందుకు పనికిరావు అని భగవంతుడు చెప్పాడు.

మీరు సాధన చేస్తూ ఉంటే లోపలఉన్న శాంతి మీకు కొద్దిగా అనుభవంలోనికి వస్తూ ఉంటుంది. అది మరలపోతూ ఉంటుంది. మీ వాసనలు అనుభవాన్ని స్థిరంగా ఉండనివ్వవు. అప్పుడు అభ్యాసం విడిచిపెట్టకుండాఉంటే, సత్పురుషుల సహవాసం విడిచిపెట్టకుండా ఉంటే, ఈశ్వరచింతన విడిచిపెట్టకుండా ఉంటే, ఆహారనియమం విడిచిపెట్టకుండా ఉంటే నీకు కలిగిన అనుభవం శాశ్వతం అయ్యేరోజు వస్తుంది. అనుభవం శాశ్వతం అయితే గాని నీవు జననమరణ చక్రంలో నుండి విడుదల పొందలేవు. ప్రాణ ప్రయాణ సమయంలో నా ధ్యాసలో ఉంటే నన్నే పొందుతావు అని భగవంతుడు చెప్పాడు. భగవంతుడికి పక్షపాతంలేదు. జీవుడు శరీరం విడిచిపెట్టేటప్పుడు ఏ ధ్యాసలో ఉన్నాడో దానిని బట్టి పునర్జన్మ ఆధారపడి

ఉంటుంది.  ఆయన మీద నెపాలు వేయనక్కరలేదు.  ప్రాణ ప్రయాణ సమయంలో నీకు ఎటువంటి ధ్యాస ఉండాలో, ఈశ్వర స్మరణ నీకు ఉందో లేదో ఇప్పటినుండి బహుజాగ్రత్తగా చూసుకుంటూ ఉండు.  జీవితం పొడుగునా సాధన చేసినా ప్రాణ ప్రయాణ సమయంలో భగవంతుని స్మరణ రావటంకష్టం.  అందువలన బహుజాగ్రత్తగా ఉండు.  లోపలఉన్న సద్వస్తువు నీకు అనుభవంలోనికి వచ్చేవరకు లోపలకు వెళ్ళే మాటల విషయంలోను, లోపలనుంచి బయటకు వచ్చే మాటల విషయంలోను జాగ్రత్తగా ఉండండి.  తిండి విషయంలో జాగ్రత్తగా ఉండండి.  నీకు నిజమైన బంధువు ఎవడు?  నిజమైన స్నేహితుడు ఎవడు?  అంటే లోకం అంతా నిన్ను విడిచిపెట్టేసినా ఏ బంధువు అయితే వచ్చి చిరునవ్వుతో నిన్ను ఆదరిస్తాడో వాడే నిజమైనబంధువు, ఏ స్నేహితుడు అయితే వచ్చి చిరునవ్వుతో నిన్ను ఆదరిస్తాడో వాడే నిజమైనస్నేహితుడు అని షేక్స్పియర్ చెప్పాడు.  ఆడే బొమ్మలు నిజం అనుకొంటున్నాము.  ఆడించేవాడు లేడు అనుకొంటున్నాము.  అదే మాయకు గుర్తు. ఆడించేవాడు లేకుండా ఆడే బొమ్మలు ఉండవు.  ఎప్పుడైనా నీకు కొంచెం శాంతి కలుగవచ్చు, ఆనందం కలుగవచ్చు, అప్పుడు పొంగిపోవద్దు. అదే నిజం అనుకోవద్దు.  అది శాశ్వతం అవ్వాలంటే మరణానికి, జీవితానికి నీకు బేధం కనబడకూడదు. అప్పుడు ఆనందం శ్వాశ్వతం అయినట్లు గుర్తు.  అప్పుడు దేహం చనిపోయినా కూడా నేను ఉన్నాను అని నీకు తెలుస్తూ ఉంటుంది.  జీవితంలో అన్నీ తలంపులే గాని నేను ఉన్నాను అనేది తలంపుకాదు.  అది తలంపులకు అతీతమైనది.  అది అనుభవం.  ఆ స్థితిని చేరేవరకు నీవు సజ్జన సాంగత్యం విడిచిపెట్టవద్దు.  ఆహార నియమం విడచిపెట్టవద్దు అజాగ్రత్తగా ఉండవద్దు, మెలుకువగా ఉండు.  నీ ఇంట్లోవారి మీద వంపులు పెట్టి సాధన మానవద్దు.  జెంటిల్‌మెన్ ఎవడు అంటే మనస్సులో ఏదైతే అనుకొంటున్నాడో అది నోటితో చెప్పేవాడు, నోటితో ఏదైతే చెపుతున్నాడో అది చేతితో చేసేవాడు మాత్రమే పెద్దమనిషి.  ఒక అమ్మగారు చెపుతున్నారు. నేను భగవాన్‌తో మాట్లాడలేదు, నాతో భగవాన్ మాట్లాడలేదు కాని ఆయన దగ్గరనుండి వచ్చే శాంతి తరంగాలు నా హృదయాన్ని తాకుతున్నాయి అని స్పష్టంగా నాకు తెలుస్తోంది. వాటి శక్తి నాకు తెలియకపోయినా, హృదయంలోనికి చేరుకోవటానికి ఈ శాంతి తరంగాలు నాకు ఉపయోగపడతాయేమో అంటున్నారు.  రహస్యం అంతా మనస్సులో ఉంది.  మనస్సు అణిగితే ఏమీలేదు.  మనస్సు అణగటానికి మాటలలో నియమం, నిద్రదగ్గర నియమం, ఆహారనియమం ముఖ్యం.  ఈ మూడు నియమాలు ఉంటే చలిస్తున్న మనస్సు అణగటం



5A

ప్రారంభిస్తుంది. కొంతమంది నోరు తెరిస్తే చాలు వారిని వారు పొగుడుకుంటారు, లేకపోతే ఇతరులను విమర్శిస్తారు.  ఇవి రెండూ ఆత్మజ్ఞాన సముపార్జనకు ఆటంకాలు.

దేహప్రారబ్దమును బట్టి మీకు సుఖం వచ్చినా, దు:ఖం వచ్చినా రెండూ నిజం కాదు. మీరు శాంతిని కాపాడుకోండి.  మీరు శాంతిని కాపాడుకొంటే మీకు ఉన్న శాంతే మీ బలహీనతలతో పోరాడి వాటిని బయటకు గెంటివేస్తుంది.  మీకు శాంతి లేకపోతే పోరాట పటిమ తగ్గిపోతుంది.  పోరాట పటిమ తగ్గిపోతే జ్ఞానం పొందటానికి ఏవైతే ఆటంకాలు ఉన్నాయో అవి బయటకు వెళ్ళవు, లోపలే ఉండిపోతాయి, హృదయాన్ని ఖాళీ చెయ్యవు. హృదయం ఖాళీ అవ్వకపోతే జ్ఞానం రాదు.  అలవాట్లు ఎలా ఉంటాయి అంటే కూర్చోవటానికి మాకు కొద్దిగా చోటు ఇవ్వండి అంటాయి.  కొద్దిగా చోటు ఇస్తే నెమ్మదిగా పడుకొంటాయి. అంటే అలవాట్లకు కొద్దిగా చోటు ఇస్తే అవి పెరిగిపోతాయి.  స్త్రీకి నిజమైన భర్త శాంతి, పురుషుడికి  నిజమైన భార్య శాంతి, హృదయంలో ఉన్న శాంతి దొరికితే భర్త చనిపోయినా భార్యకు ఏమీ అనిపించదు, భార్య చనిపోయినా భర్తకు ఏమీ అనిపించదు.  శాంతి లేకపోతే ఎన్నిఉన్నా ప్రయోజనం లేదు, శాంతిలేనివాడికి సుఖంలేదు.  నీకు శాంతి కుదిరితే మనస్సు నశిస్తుంది.  అంతేగాని ఏదో చిరాకుగా ఉండి, కోపంగా ఉండి గుడిచుట్టూ తిరుగుతూ ఉంటే అలా మనస్సు నశించదు, మనస్సు పెరుగుతుంది. నీకు బయట చూపు అలవాటు అయిపోయింది, లోచూపు నేర్చుకో.  ముందు శాంతిని అలవర్చుకో, లోచూపు అలవాటు అవుతుంది. శాంతి,  లోచూపు నీకు సహజం అవ్వాలి.  టెక్నాలజీ అభివృద్ది అయ్యింది అని చెపుతారు దాని వలన నీవు ఎక్కడ బాగుపడినట్లు.  టెక్నాలజీ మనకు కంఫర్టు ఇస్తుంది అంతే.  నీకు బోదకాలు వస్తే లావుగా ఉన్నాను, ఆరోగ్యం బాగానే ఉంది అంటే ఆమాటకు అర్థం ఏమిటి?  బోదకాలు అనేది రోగం.  టెక్నాలజీ అభివృద్ది అవ్వటంవలన నీ మనస్సులో ఏమైనా మార్పు వచ్చిందా?  బయటనుండి మీకు గౌరవం వస్తోంది అనుకోండి, లేకపోతే అగౌరవం వస్తోంది అనుకోండి ఏది వచ్చినా బయటనుండే వస్తున్నాయి.  నీకు లోపల శాంతి కుదిరినప్పుడు ఏది వచ్చినా అది మీరుకాదు అన్న సంగతి మీకు తెలుస్తూ ఉంటుంది. దేహప్రారబ్దమును బట్టి బయటనుండి గొడవలు వస్తూ ఉంటాయి గాని అవి మిమ్మల్ని తాకవు ఎందుచేతనంటే అవినిజం కాదు అని మీకు తెలుస్తూ ఉంటుంది.  బయటనుండి మంచి గొడవలు వచ్చినా చెడ్డ గొడవలు  వచ్చినా అవి మనం కాదు కదా, వాటి గొడవ మనకేల అని మీకు అనిపిస్తుంది.  లోపల శాంతి కుదిరినప్పుడు బాహ్యాప్రపంచం నుండి

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

| | | |
|---|---|---|
| 25-10-2002 | శుక్రవారం | భీమవారం, త్యాగరాజభవనం |
| 27-10-2002 | ఆదివారం | ఐ.భీమవరం |
| 28-10-2002 | సోమవారం | కైకలూరు, కళ్యాణ మండపం |
| 6-11-2002 | బుధవారం | జువ్వలపాలెం |
| 14 నుండి 22-11-2002 | | అరుణాచలం క్యాంపు<br>దీపోత్సవం 20-11-2002 బుధవారం |



గొల్లలమామిడాడ
శ్రీ కోదండరామమూర్తి వారు



శ్రీ కోదండరామచంద్రమూర్తి
వారి దేవస్థాన గోపురం

దిll 6-10-2002: గొల్లలమామిడాడ : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం తూ॥గో॥జిల్లా గొల్లలమామిడాడ గ్రామంలో వేంచేసియున్నశ్రీ కోదండరామచంద్రమూర్తి వారి దేవస్థానమును సద్గురు శ్రీ నాన్నగారు వారి భక్తులతో దర్శించినారు. మధ్యాహ్నం 2 గం॥లకు శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానమునందు సద్గురు శ్రీ నాన్నగారు అనుగ్రహభాషణములు ప్రవచించినారు.

20-10-2002

### శ్రీ రమణ క్షేత్రం ప్రచురణలు

| నెం. | పుస్తకం పేరు | వెల |
|---|---|---|
| 1. | వినీలాకాశంలో వింతకాంతి | 25/- |
| 2. | అమృత వాక్కులు | 20/- |
| 3. | The Call of the Holy Hill | 20/- |
| 4. | మధుర వాక్యములు | 10/- |
| 5. | శ్రీ రమణ ప్రస్థానత్రయం | 12/- |
| 6. | శ్రీ రమణ మహిమలు | 5/- |
| 7. | దైవ సంపద | 12/- |
| 8. | జ్ఞాన కిరణాలు | 6/- |
| 9. | సద్గురు శ్రీ నాన్నగారు | 3/- |
| 10. | శ్రీ రమణ ప్రసాదం | 5/- |
| 11. | అక్షరమణమాల | 10/- |
| 12. | శ్రీ నాన్న ప్రవచనాలు | 20/- |
| 13. | వాశిష్ఠ రమణీయం | 5/- |
| 14. | సత్యాన్వేషణ-సత్యదర్శనం | 10/- |
| 15. | శ్రీ రమణ అనుగ్రహతరంగాలు | 60/- |

### శ్రీ రమణ క్షేత్రంలో లభించు శ్రీరమణాశ్రమ ప్రచురణలు

| నెం. | పుస్తకం పేరు | వెల |
|---|---|---|
| 1. | శ్రీ రమణ భాషణములు | 80/- |
| 2. | శ్రీ రమణ లేఖలు | 80/- |
| 3. | శ్రీ రమణ దివ్య జీవితమకరందం | 50/- |
| 4. | నీ సహజ స్థితిలో ఉండు | 50/- |
| 5. | శ్రీ మహర్షి | 20/- |
| 6. | నేను ఎవడను? | 3/- |
| 7. | శ్రీ రమణ మహర్షి బోధలు | 20/- |
| 8. | శ్రీ రమణ కథాసుధ | 15/- |
| 9. | శ్రీ రమణ వైభవం | 45/- |
| 10. | శ్రీ రమణ గ్రంథమాల | 75/- |
| 11. | ఋభుగీత సారం | 15/- |
| 12. | శ్రీ రమణ స్మరణామృతం | 70/- |

నోట్ : పోస్టల్‌ద్వారా కావలసినవారు పోస్టల్ ఖర్చులుకూడా పంపించవలెను.

### రమణ భాస్కర ప్రచురణల బైండులు

| | | |
|---|---|---|
| 1. | 1998-1999 | రు. 50/- |
| 2. | 1999-2000 | రు. 100/- |
| 3. | 2000-2001 | రు. 100/- |
| 4. | 2001-2002 | రు. 125/- |

**సద్గురు శ్రీ నాన్నగారి ప్రవచనములు ఆడియో క్యాసెట్లు మరియు ఆడియో సి.డి.లు కొరియర్ ద్వారా పంపబడును, క్యాసెట్ ధర : రు. 40/- , సి.డి. ధర : రు. 55/-లు మాత్రమే**

### విజ్ఞప్తి

రమణభాస్కర చందాదారుల యొక్క అడ్రసులో ఏవిధమైన మార్పులు ఉన్నా లేదా పుస్తకములు అందకపోయినా పాత అడ్రసుతో పాటు కొత్త అడ్రసును తెలియజేస్తూ పోస్ట్‌కార్డు వ్రాయండి.

రమణ భాస్కర